


# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

**FEBRUARY 2006**

సంవత్సర చందా రూ. 50/-

## క్రీస్తు సంఘములు సమర్పించుచున్న

## సత్యవాణి టి.వి. కార్యక్రమములను

| | | |
|---|---|---|
| ప్రతి మంగళవారం | : | ఉదయం 6:30 గం॥లకు 'మా' టి.వి. లోను |
| ప్రతి శనివారం | : | ఉదయం 6:30 గం॥లకు 'తేజ' ఛానల్ లోను చూడండి |
| ప్రతి గురువారం (కాకినాడలో మాత్రమే) | : | SITI కేబుల్ & IN కేబుల్‌లో ఉదయం 7:00 గం॥లకు, సాయంత్రం 5:30 గం॥లకు |
| ప్రసంగీకులు | : | బ్రదర్. జాషువా గూటం<br>బ్రదర్. రిక్కీ గూటం |

సత్యసువార్తను వినండి !!

మీ బంధు మిత్రులకు విన్పించండి !!

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH


P.O.Box-80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**


*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి 26 ఫిబ్రవరి 2006 సంచిక 7


# క్రీస్తు యొక్క రెండవ రాకడ

## (The Second Coming of Christ)

క్రైస్తవులకు యేసుక్రీస్తు యొక్క జనన, మరణ, పునరుత్థానములు ఎంత ప్రాముఖ్యమో ఆయన రెండవ రాకడ కూడ అంతే ప్రాముఖ్యమైనది. యేసు మొదట ఎంత ఖచ్చితముగా ఈ లోకమునకు వచ్చెనో అంతే నిశ్చయముగ ఆయన మరల రాబోవుచున్నాడని బైబిలు బోధించుచున్నది. గతములో ఆయన మొదట వచ్చెను. భవిష్యత్తులో ఆయన రాబోవుచున్నాడు. మొదటిసారి ఆయన శరీరధారియై వచ్చెను. రెండవసారి మహిమ గల ప్రభువు వలె వచ్చును. ముందు ఆయన మానవ రక్షకునిగా వచ్చెను. ఇప్పుడు మానవ తీర్పరివలె మరల వచ్చుచున్నాడు. ఆయన ఎంత నిజముగా తిరిగి వెళ్ళెనో అంత నిజముగ తిరిగి వచ్చును అని బైబిలు బోధించుచున్నది.

క్రీస్తు మొదటిసారి ఈ లోకమునకు

వచ్చినప్పుడొక శిశువువలె జన్మించెను, వినయ విధేయతలతో పెద్దవాడాయెను, దీనత్వముతో తన రాజ్య సువార్తను ప్రకటించెను. ఆయన శ్రమల ననుభవించెను, సిలువపై మరణించెను, సమాధి చేయబడెను, మృత్యుంజయుడై మూడవ దినమున సమాధిని గెలిచి లేచెను. కొద్ది దినములు తన శిష్యులతో గడిపిన తరువాత పరలోకమున కెక్కిపోయెను. అయితే మరల వత్తునని వాగ్దానము చేస్తూ ఆయన ఆరోహణు డాయెను. అవిశ్వాసి అయితే క్రీస్తు ఓడిపోయెనని అనుకొనును. కాని విశ్వాసి అయితే క్రీస్తు యొక్క విజయములో తన విజయమును నిరీక్షించును.

యేసు చనిపోవకముందే తన శిష్యులకు ఆయన రెండవ రాకడను గూర్చి బోధించెను : "మీ హృదయము లను కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచు చున్నారు, నాయందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు. లేనియెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. నేను వెళ్ళి మీకు మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును" అని యేసు తన శిష్యుల నాదరించెను (యోహాను 14:1-3). "ఆయన శ్రమపడిన తరువాత నలువది దినముల వరకు వారి కగుపడుచు, దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించెను. అనేక ప్రమాణములను చూపి వారికి తన్ను తాను సజీవునిగి కనుపరచు కొనెను. "మీరు యెరుషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను, భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను. ఈ మాటలు చెప్పి వారు చూచుచుండగా ఆయన ఆరోహణ మాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను. ఆయన వెళ్ళుచుండగా వారు ఆకాశమువైపు తేరి చూచుచుండిరి ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలచి గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశము వైపు చూచుచున్నారు? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏరీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (అపొ.కా 1:3, 8-11).

యేసుక్రీస్తు పరలోకమున కెక్కిపోయిన నాటినుండి నేటివరకును ఆయన రెండవ రాకడను గూర్చి క్రైస్తవుల

నిరీక్షించుచున్నారు. థెస్సలోనికయలో యున్న క్రీస్తు సంఘస్థులను సంబోధిస్తూ పౌలు ఇట్లు వ్రాసెను : "సహోదరులారా, నిరీక్షణలేని యితరుల వలె మీరు దు:ఖపడకుండ నిమిత్తము నిద్రించుచున్న వారిని గూర్చి మీకు తెలియకుండుట మాకిష్టము లేదు. యేసు మృతిపొంది తిరిగి లేచెనని మనము నమ్మిన యెడల అదే ప్రకారము యేసునందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడ వెంట బెట్టుకొని వచ్చును. మేము ప్రభువు మాటలను బట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచి యుండు మనము నిద్రించిన వారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను, ప్రధాన దూతశబ్దము తోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తు నందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై యుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండ లమునకు మేఘముల మీద కొనిపోబడు దుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము. కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి" (1 థెస్స 4:13-18).

మనము ప్రభువు యొక్క మొదటి రెండు రాకడల మధ్య నివసించు చున్నాము. ఆయన మొదటి రాకడను విశ్వాసముతో వెనుకకు చూతుము. అయితే ఆయన రెండవ రాకడను గూర్చి నిరీక్షణతో ఎదురు చూతుము. క్రైస్తవులు ప్రతి ఆదివారమున ప్రభురాత్రి భోజనము నాచరించునపుడు ఆయన రెండవ రాకడను గూర్చిన వారి నిరీక్షణను నూతనపరచుకొందురు. "మీరు ఈరొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు" అని పౌలు 1 కొరింథి 11:26లో వ్రాసెను.

క్రీస్తు రెండవ రాకడ ఎప్పుడు వచ్చును? అనేకులు దీనిని గూర్చి జోస్యము చెప్పుటకు మొదలిడిరి. భక్తులమని చెప్పుకొనువారు క్రీస్తు ఫలాని సంవత్సరములో ఫలాని దినమున వచ్చునని భవిష్యత్తు చెప్పి మోసగాండ్రని తమకుతామే నిరూపించుకొనిరి. విల్లియం మిల్లర్ అనునతడు క్రీస్తు 1843లో వచ్చునని ముందు జోస్యము చెప్పెను. జాన్ టి.రస్సెల్ అనునతడు 1914లో క్రీస్తు వచ్చునని చెప్పెను. భారతదేశములో భక్తులని చెప్పుకొనువారిలో ఒకడు 1964లో క్రీస్తు తప్పక వచ్చునని ప్రవచించెను. అయితే క్రీస్తు ఇంకను రాకపోవుటవలన వీరందరు కపట భక్తులని, అబద్ధ ప్రవక్తలని లోకము

వెంటనే గ్రహించెను. క్రీస్తు రెండవ రాకడ విషయమై వారు బైబిలును జాగరూకతతో చదివిన యెడల అట్టి పొరపాట్లను వారు చేయకపోయెదరు. నిజానికి క్రీస్తు ఎప్పుడు వచ్చునో ఏ మానవునికి తెలియదు. అది తండ్రియైన దేవునికి ఒక్కనికే తెలియును; కుమారునికి గాని, దేవదూతలకు గాని అది తెలియదు. అందు విషయమై యేసు ఇట్లు చెప్పెను : "అయితే ఆ దినమును గూర్చియు, ఆ ఘడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగును గాని యే మనుష్యుడైనను, పరలోక మందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగరు" (మత్త 24:36). ఆ దినమును గూర్చి దూతలు గాని, క్రీస్తు గాని ఎరుగకుండిన యెడల, తండ్రి ఒక్కడు మాత్రమే ఎరిగి యుండిన యెడల నేనుగాని, మరింకొక దివదయినను గాని ప్రభువుదినమెప్పుడు వచ్చునో ఎట్లు చెప్పగలము? ఈ విషయమై ముందుగనే క్రీస్తు మనలను మత్తయి 24:23-27లో ఇట్లు హెచ్చరించెను: "ఆ కాలమందు ఎవడైనను - ఇదిగో క్రీస్తు ఇక్కడ ఉన్నాడు, అక్కడ ఉన్నాడు అని చెప్పిన యెడల నమ్మకుడి. అబద్ధపు క్రీస్తులును, అబద్ధ ప్రవక్తలును వచ్చి సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోస పరచుటకై గొప్ప సూచక క్రియలను, మహాత్కార్యములను కనబరచెదరు. ఇదిగో ముందుగా నేను మీతో చెప్పి యున్నాను. కాబట్టి ఎవరైనను - ఇదిగో అరణ్యములో ఉన్నాడని మీతో చెప్పినను వెళ్ళకుడి ఇదిగో లోపలి గదిలో ఉన్నాడని చెప్పినను నమ్మకుడి, మెరుపు తూర్పున పుట్టి పడమటివరకు ఏలాగు కనబడునో అలాగే మనుష్య కుమారుని రాకడయు నుండును".

యేసుక్రీస్తు రెండవసారి ఎప్పుడు వచ్చునో ఎవరికిని తెలియదు గాని ఆయన రాకడ అకస్మాత్తుగా వచ్చును. ప్రభువు దొంగవచ్చునట్లు వచ్చునని వాక్యము చెప్పుచున్నది. ఆయన దొంగయని కాదుగాని, దొంగవలె, మనము అనుకొనని సమయమున వచ్చును. అందుకే పరిశుద్ధాత్ముడు ఇట్లు మనలను హెచ్చరించుచున్నాడు : "రాత్రివేళ దొంగ ఏలాగు వచ్చునో, అలాగే ప్రభువు దినము వచ్చును అని మీకు బాగుగా తెలియును. లోకులు - నెమ్మదిగా యున్నది. భయమేమియు లేదని చెప్పుకొనుచుండగా, గర్భిణి స్త్రీకి ప్రసవవేదన వచ్చునట్లు వారికి అకస్మాత్తుగ ముగా నాశనము తటస్థించును గనుక వారెంత మాత్రము తప్పించుకొనలేరు. సహోదరులారా, ఆ దినము దొంగవలె మీ మీదికి వచ్చుటకు మీరు చీకటిలో ఉన్నవారు కారు" (1 థెస్స 5:2-4).

యేసుక్రీస్తు రెండవసారి ఎప్పుడు వచ్చునో మనకు తెలియదు గాని, ఆయన వచ్చినప్పుడు ఏమి జరుగునో వాక్యము ఇట్లు చెప్పుచున్నది : "ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు. ప్రతి నేత్రము ఆయనను చూచును, అయనను పొడిచినవారును చూచెదరు. భూజను లందరును ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు" (ప్రక 1:7). ఆయన వచ్చినప్పుడు ఆకాశము, భూమియు దాని మీదనున్న కృత్యములన్నియు కాలి పోవును. వేదవాక్యమును ఇందు విషయమై వినుడి : "అయితే ప్రభువు దినము దొంగ వచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును. పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమై పోవును. భూమియు దాని మీదనున్న కృత్యములును కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమైపోవునవి గనుక, ఆకాశ ములు రవులు కొని లయమై పోవునట్టియు, పంచభూతములు మహావేండ్రముతో కరిగి పోవునట్టియు, దేవుని దినపు రాకడకొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో ఆపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను" (2 పేతురు 3:10, 11).

యేసుక్రీస్తు మొదటిసారి పాపులను రక్షించుటకు వచ్చెను. ఆయన రెండవ సారి వచ్చినప్పుడు సువార్తకు లోబడని వారికి ప్రతిదండన చేయబోవుచున్నాడు. అందువలననే "ప్రభువైన యేసుతన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకము నుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై దేవుని నెరుగని వారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు, మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతోకూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే" యని 2 థెస్స 1:7-9లో పౌలు వ్రాసెను.

యేసు ప్రభువు మరల వచ్చునప్పుడు మృతుల పునరుత్థానము జరుగును. "దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానము నకును, కీడు చేసినవారు తీర్పు పునరు త్థానమునకును బయటికి వచ్చెదరు" అని యోహాను 5:28, 29లో యేసు బోధించెను. "అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగుచేయబడుదురు; గొల్లవాడు మేకలలో నుండి గొఱ్ఱెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి కుడివైపున గొఱ్ఱెలను ఎడమవైపున మేకలను నిలబెట్టును". ఎడమవైపున

నున్నవారు నిత్యశిక్షకును, కుడివైపున నున్న నీతిమంతులు నిత్యజీవమునకును పోందురు (మత్తయి 25:31-46). "ఎందుకనగా తాను జరిగించిన క్రియలచొప్పున, అవి మంచివైనను సరే చెడ్డవైననుసరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరము క్రీస్తు న్యాయ పీఠము యెదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింథి 5:10).

క్రీస్తు రెండవసారి వచ్చినప్పుడు తన శిష్యులతో కూడ యెరూషలేము నుండి వెయ్యేండ్లు పరిపాలించునని అనేకులు బోధింతురు. బైబిలు అయితే అట్లు బోధించుటలేదు. క్రీస్తు మరల తన పాదములను భూమిపై మోపునని ఎక్కడ వ్రాయబడలేదు. ఆయన మేఘరూఢుడై వచ్చునని, ఆయనను ఎదుర్కొనుటకు మనము ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుమని వాక్యము బోధించుచున్నది. ఆయన ఇప్పుడు రాజైయున్నాడు. ఆయన రెండవ రాకడలో తన రాజ్యమును తండ్రికి అప్పగించును. 1 కొరింథి 15:23-24 చదువుకుందము : "ప్రతివాడును తన వరుసలోనే బ్రదికింపబడును; ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు వచ్చినప్పుడు ఆయనవారు బ్రదికింపబడుదురు. అటు తరువాత ఆయన సమస్త ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును. అప్పుడు అంతము వచ్చును".

యేసుప్రభువు తప్పక రాబోవుచున్నాడు. ఆయన ఎందుకు ఇంత కాలము ఆలస్యము చేసెను? అని నీవనుకొనవచ్చును. "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాదు గాని, యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు" (2 పేతు 3:9). గనుక మిత్రుడా, నీవు సిద్ధముగ నున్నావా? లేని యెడల నీవు ఆయనను విశ్వసించి, మారుమనస్సు నొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది ఇప్పుడే ఆయన నెదుర్కొనుటకు సిద్ధపడుము.

# యెవని యొద్దకు వెళ్ళుదుము?

(To whom shall we go?)

ఇంచు మించు రెండువేల సంవత్సరముల క్రితము గలిలయ సముద్ర తీరమున ఒక చక్కటి సంఘటన జరిగెను. యేసు జనసమూహములకు బోధించెను. ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలతో అయిదువేల కంటె ఎక్కువ మందికి ఆయన అద్భుతముగా ఆహారము పెట్టెను. మరల ఆయన బోధింప సాగి ప్రజలకు ఖండితముగా సత్యవాక్యమును ప్రకటించెను. "అప్పటి నుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుకకు తీసి మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు. కాబట్టి యేసు - మీరు కూడ వెళ్ళిపోవలెనని యున్నారా? అని పండ్రెండు మందిని అడుగగా సీమోను పేతురు, ప్రభువా యెవని యొద్దకు వెళ్ళుదుము? నీవే నిత్యజీవపు మాటలు గల వాడవు; నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించి యెరిగి యున్నామని ఆయనతో చెప్పెను" (యోహాను 6:66-69). యెవని యొద్దకు వెళ్ళుదుము? అను ఈ మాటలను నేటి మన ధ్యానము నిమిత్తము వినియోగించు కొందము.

యేసుక్రీస్తు ఈ లోకములో సంచారము చేయుచుండగా అనేకులు ఆయనను వెంబడించిరి. వారిలో ప్రతి వానికి క్రీస్తులో ఉన్న ఆశలు, అభిప్రాయములు వేర్వేరు. క్రీస్తును గూర్చిన ప్రయోజనము కూడా వారికి వేర్వేరుగా యుండెను. కొంతమంది క్రీస్తుతో ఉండి లాభమును సంపాదించుకొనుటకు, కొంతమంది కడుపునింపుకొనుటకు, కొంతమంది తమరోగములను బాగు చేసికొనుటకు, కొంతమంది ఆయన చేయుచున్న అద్భుత కార్యములను చూచి తన సమయాన్ని వెళ్ళబుచ్చుటకు ఆయనను వెంబడించుచుండిరి. మరికొందరయితే ఆయనే దేవుని కుమారుడని యెరిగి నిత్యజీవపు మాటలు గల వాడని యెరిగి అందు నిమిత్తము ఆయనను వెంబడించిరి.

అయితే జనసమూహములోను, ఆయన శిష్యులలోను అనేకులు ఆయన రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదని యెరిగి వారికి కలిగే లాభము ఆర్థికముగా ఏమీ లేదని తెలిసికొని అప్పటినుండి వారు వెనుక తీసి మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు. అయితే ఆయన ఏర్పరచుకొనిన పండ్రెండు మందితో మీరుకూడ వెళ్ళిపోవలెనని యున్నారా? అని యడిగెను. మానవుని

స్వేచ్ఛను క్రీస్తు గౌరవించెను. ఆయన వెంబడి బలవంతముగాను, బలత్కారముగాను వచ్చువాడు ఆయనకు అక్కరలేదు. క్రీస్తును వెంబడించాలా? వద్దా? అనే ప్రశ్నను ఆయన ప్రతి మానవునికి వదలివేసి యున్నారు. తమ భుక్తి కొరకు వేలకొలది ఆయనను వెంబడించు వారికంటె నిజమైన విశ్వాసము కలిగి వెంబడించు వారు కొద్దిమందియుంటే చాలునని ఆయన తలంచెను. ఒకడు ఆయనను వెంబడించుచున్న యెడల సరియైన హృదయాలోచన కలిగి వెంబడించవలెనని యేసుక్రీస్తు కోరుచున్నారు. యేసును వెంబడిస్తూ పేతురు అనేక పొరబాట్లు చేసెను. నిజమే, గాని అతని లోలోపల ఉన్న ఉద్దేశము ఒక్కటే, తన ప్రభువును వెంబడించుటయే ! అందుకే ప్రభువా యెవని యొద్దకు వెళ్ళుదుము? నీవే నిత్యజీవపు మాటలు గలవాడవు, నీవే దేవుని పరిశుద్ధుడవు అని ధైర్యముగా చెప్పగలిగెను.

మన ప్రశ్నలను మరల జ్ఞాపకము చేసికొందము. యెవని యొద్దకు వెళ్ళుదుము? మనశరీరక స్వభావమును బట్టి మనం అనేక పొరపాట్లు చేయుదుము. మన సహచరుల వలన అనేక శోధనలకు గురియగుచు యుందుము. అనేక ఆశలతో మనలను ఈడ్చుకుపోయే లోకంలో మనము జీవించుచున్నాము. మన భారము చాలా బరువైనది, మన దు:ఖము చాల భరింపరానిది, మనకు వచ్చే సందేహములు లెక్కలేనివి, మన పాపము చాల సిగ్గుకరమైనది, నిత్యజీవము కొరకైన ఆశ చాల బలమైనది. వీటినన్నిటిలోను మనకు ఆదరణగాను, హెచ్చరికగాను, మన ప్రశ్నలన్నిటికి జవాబిచ్చువానిగాను ఎవరైనా ఉంటే బావుండును. అందు వలనే పేతురు వేసిన ప్రశ్న మన ప్రశ్న యగుచున్నది. యెవని యొద్దకు వెళ్ళు దుము?

మన ప్రశ్నలకు జవాబును కనుగొను టకు ఆత్మీయ తృష్ణను తీర్చుకొనుటకు మొదటిగా మనము ప్రకృతి యొద్దకు వెళ్ళుదుమా? ఈ ప్రకృతి నంతా చేసినవాడెవడు? ఈ గొప్ప ప్రకృతి గ్రంధమంతా దేవుని మహిమను కొనియాడుచునే యున్నది : "ఆకాశ ములు దేవుని మహిమను వివరించు చున్నవి" (కీర్తన 19:1). మనం ప్రకృతిని ఆశ్రయించిన యెడల పాపములకు క్షమాపణగాని, మన అపరాధముల నుండి విమోచనగాని, పాపభరితమైన ఆత్మకు విశ్రాంతిగాని, పునరుత్థానమును గూర్చి, నిత్యజీవితమును గూర్చి నిరీక్షణ గాని మనకు లభించదు. ఈ విషయాల్లో ప్రకృతి యొద్దకు వెళ్ళలేము.

సరిగదా ప్రకృతి నుండి మనము దేవుని తెలిసికొనవలెనని ఆయన కోరుచున్నారు. "ఆయన అదృశ్య లక్షణములు అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును. జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి" (రోమా 1:20).

ప్రకృతి నుండి మనకు జవాబు లభించుటలేని యెడల ఈ లోకస్థుల దగ్గరకు వెళ్ళగలమా? వారు జీవించే జీవితమంతయు ఇప్పటికొరకే, ప్రస్థుతానికే. తినుము, త్రాగుము, సంతోషించుము అనేది వారి వేదాంతం. అనేకులు త్రాగుడులోను, జూదములోను, వివిధ రకములైన వినోదములోను తమ సమస్యలను మరచిపోవాలనుకుంటారు. గాని ఆయా వ్యసనముల వలన తమ పాపభీతి, అపరాధముల భారము మరింత ఎక్కువగును. అట్టివారు శ్రమలు సంభవించినపుడు క్రీస్తు అనుచరుల సహాయమును కోరుదురు. ఈ జీవిత కాలము మట్టుకే నిరీక్షణ కలిగియున్న వారిని 'వెర్రివాడా ఈరాత్రి నీ ప్రాణము నడుగుచున్నారు; నీవు సిద్ధపరచినవి ఎవనివగునని" దేవుడడుగుచున్నారు. ఈ లోకమును లోకస్థులను వెంబడించిన యెడల కలుగు ఫలితము శూన్యము. "ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటి నైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకములో ఉన్నదంతయు అనగా శరీరాశయు, నేత్రాశయు జీవపు బంబమును తండ్రివలన పుట్టినవికావు; అవి లోకసంబంధమైనవే. లోకమును దాని ఆశయు, గతించి పోవును" అని దేవుని వాక్యము చెప్పుచున్నది (1 యోహాను 2:15,16).

మన ఆత్మీయ తృష్ణను తీర్చుకొనుటకు నాస్థికుల యొద్దకు, ఆస్థికుల యొద్దకు లేక నిర్దేవుల యొద్దకు వెళ్ళుదుమా? మన సమస్యలన్నిటిని గూర్చి మన చెవులు, కళ్ళు మూసి కొందుమా? నిత్యజీవితము కొరకు మోక్షము కొరకు మన ఆత్మలు పెట్టు ప్రలాపములను అణచివేయగలమా? నిత్యజీవము కొరకున్న ఆశను నిత్యజీవ మంటూలేదని చెప్పి మోసగించు కొందుమా? ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాస్థికులు తమ ఆఖరి గడియలలో దేవుని గూర్చిన నిరీక్షణను వ్యక్తపరచినట్లు మనము ఎరుగుదుము గదా. మనము అట్టివారి యొద్దకు వెళ్ళలేము.

కొంతమంది విజ్ఞాన శాస్త్రమును తరచి ఈ లోక జ్ఞానమును సంపాదించి దానితోనే సంతృప్తి జెందుచున్నారు. మన ఆత్మీయ మార్గమును చూపుటకొరకు

విజ్ఞాన శాస్త్రము నొద్దకు వెళ్ళుదుమా? ఈ విశ్వమును, దానియందున్న సమస్తమును మనము చదువ వచ్చును గాని, మన హృదయమును మాత్రం అది మార్చలేదు. ఈ విశ్వాన్ని తరచుట ద్వారా ఆయా కొండల యొక్కయు బండల యొక్కయు వయస్సును మనం తెలిసి కొనవచ్చును గాని మనకై చీల్చబడిన బండను మాత్రం తెలిసికొనలేము. నేనెక్కడి నుండి వచ్చాను? నా గమ్యమేమిటి? అను ప్రశ్నలకు విజ్ఞాన శాస్త్రము జవాబీయ లేదు. జీవనోత్పత్తిని గూర్చి పదార్థోత్పత్తిని గూర్చి, మానవ మనస్సాక్షిని గూర్చి, విజ్ఞానశాస్త్రము జవాబీయ లేదు. విజ్ఞానశాస్త్రము జీవితానికి ఒక గమ్యము నీయదు, మానవుడు దానితో సంతృప్తి జెందనేరదు. ప్రతిచోట సమాధి యనంతరము జీవము న్నట్లు మనకు ఋజువులగు పడుచున్నవి. విశ్వములో యున్న ప్రతిదానికి ఒక ప్రయోజనమున్నది. మానవుడు ఏ ప్రయోజనము లేకుండా యున్నాడా?

మానవుని ఆత్మీయ తృష్ణను తీర్చుకొనుటకు మోషే ధర్మశాస్త్రమునకు గాని మానవ కల్పిత ప్రమాణముల యొద్దకు గాని వెళ్ళలేము. మానవ సృష్టి ఏమియు ఆత్మీయతను సంతృప్తి పరచలేవు. క్రీస్తులో మాత్రమే సంతృప్తి లభించును.

సరియైన జీవితమును గూర్చిన మాదిరి క్రీస్తు ఒక్కడు మాత్రమే. ఆయనలో ఆయన శత్రువులు కూడ పొరపాట్లను పట్టుకొనలేకపోయిరి. స్వనీతిపరులైన పరిసయ్యులను ఆయన ఖండించగలిగెను, దేవాలయములో వ్యాపారము చేయువారిని పారద్రోల గలిగెను. అయినను చిన్నపిల్లలను నా యొద్దకు రానీయుడి అట్టివారిదే పరలోక రాజ్యమని మృదువుగా చెప్పగలిగెను. వ్యభిచారములో పట్టుబడిన స్త్రీతో నీవు వెళ్ళి ఇకను పాపము చేయకుము అని ఆయన చెప్పగలిగెను.

ఈ లోకము ఎరిగిన పరిపూర్ణ బోధకుడు ఆయన ఒక్కడు మాత్రమే. మనము క్రీస్తు నుండి తొలగిపోయి నప్పుడు బైబిలు నుండి తొలగిపోవు దుము. పరలోకమునకు వెళ్లే మార్గమును చూపించే గ్రంధము అది ఒక్కటి మాత్రమే. బైబిలును మనము విసర్జించి నప్పుడు పాపము అనే రోగాన్ని మరింత ఎక్కువ చేసికొనుటయే గాక దాని నయము చేయగల ఒకే ఒక్క వైద్యుని సహాయమును నిరాకరింతుము. మన ఆత్మల కవుసరమగు జీవాహారము నుండి దూరమవుదుము. చివరిగా మన దరపు తీర్పునాడు వాదించగల న్యాయవాది యొక్క సహాయము నుండి దూరమవు దుము. ఇవన్నీ క్రీస్తును మనము వదలి

వెళ్ళినప్పుడు మనకు సంభవించును.

అయితే ఆయన మనలను పిలుచుచున్నాడు. ప్రకృతిని, రాళ్ళను రప్పలను ఆరాధించు వారలారా నా యొద్దకురండి, ఈ లోకమును దానిలో యున్నవాటిని ప్రేమించువారలారా వాటిని విసర్జించి రండి, నాస్థికులారా, ఆస్థికులారారండి, మానవ సిద్ధాంతములలోను, పారంపర్యములలోను మునుగు లాడుచున్న వారలారారండి; "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తమైనవారలారా నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను, దీనమనస్సు గలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నాకాడి సుళువు గాను నా భారము తేలికగాను ఉన్నవి" యని యేసుక్రీస్తు పిలుచుచున్నారు. మన ఆత్మీయ తృష్ణను, ఆకలిని తీర్చగలవాడు ఆయన ఒక్కడే, నిత్యజీవపు మాటలు గలవాడు ఆయన ఒక్కడే, సజీవుడైన దేవుని కుమారుడు ఆయన ఒక్కడే గనుక మనము ఇంకెవరియొద్దకు వెళ్ళుదుము?

నీవింకను క్రీస్తు నొద్దకు రానియెడల ఈనాడే ఆయన పిలుపునకు లోబడుము. యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుము, నీ పాపముల విషయమై మారుమనస్సు నొందుము క్రీస్తునందలి విశ్వాసమును నోటితో ఒప్పుకొని పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము. ప్రభువునందు నీవుండి ఆయన ప్రేమను చవిచూచుచు, నీ యాత్మీయానందమును యితరులకు చాటుము. అనేకులను క్రీస్తునొద్దకు తెచ్చు లాగున నీవు క్రైస్తవుడ వైతివని జ్ఞాపక ముంచుకొనుము.

- జాషువా గూటం

'సత్యవాణి' అను మా రేడియో కార్యక్రమమును ప్రతి ఆది, సోమ, మంగళ, గురువారాల్లో మధ్యాహ్నం 2-00 గం॥లకు రేడియో శ్రీలంక ద్వారా వినండి

# రక్షణ అది స్పష్టమయిందా?

వెరిజోన్ వైర్‌లెస్ వారికి తరచు ఒక వ్యాపార ప్రకటన టి.వి.లో వస్తుంది. దానిలో ఒక వ్యక్తి నేల మీద ఇటు అటు తిరుగుతూ ఒక తెలియని వ్యక్తితో మాట్లాడుతూ ఇప్పుడు నీవునన్ను వినగలుగుతున్నావా? ఇపుడు నీవు నన్ను వినగలుగుతున్నావా? ఇపుడు నీవు నన్ను వినగలుగుతున్నావా? మంచిది" అంటూ ఉంటాడు. సంకేతాల స్థావరం వద్ద వారి శ్రద్ధ మనకు ఆసక్తి కలిగిస్తుంది.

ఒకడు కిటికీ వద్ద వేలాడుతూ టి.వి. ఏంటిన్నాను సరిచేస్తూ 2,3 నలుపు-తెలుపు ఛానల్‌ను ఆవరించి యున్న మంచును శుభ్రంచేసి అడిగిన చిన్న నాటి దినాలు లారి మోర్గన్ గుర్తు చేసుకున్నాడు. ఆయన "నీవు దానిని ఇపుడు చూడగలుగుతున్నావా?" అని అడిగిన ప్రశ్న గుర్తు చేసుకున్నాడు.

మేము చిన్న పిల్లలుగా ఉన్నపుడు మాకు క్రిస్టలోడ్రివోస్ వాకీ-టాకీలు లేవు. అందువల్ల మేము రెండు రేకు డబ్బాలు ఒక స్ప్రింగ్‌కు కలిపి ఆడుకొనేవాళ్లం. మాకు తెలిసిందేమంటే శత్రువు నుండి పారిపోయేటపుడు ఒకడు రెండు డబ్బాలు పట్టుకు పోవాలి అని లేకపోతే ఎవరో ఒకరు అది విరిగిపోవచ్చు లేదా నీకు నీవే నీ పరగులో దానిని పరుగెడుటూ మాట్లాడ ప్రయత్నించినపుడు త్రొక్కి వేయనువచ్చు.

మా అమ్మ సాధారణంగా నన్ను పూర్తిపేరుతో పిలువదు. అలాపిలిచింది అంటే ఏదో ప్రమాదం ఉంది అన్నమాట. ఆమె చెప్పవలసినదంతా చెప్పేసిన తరువాతన తన చేతులు నడుముపై పెట్టుకొని ఆగి "అది స్పష్టమయిందా"? అని అడిగేది. నా ప్రాణం నాకు విలువైనదిగా ఎంచుకుంటే "స్పష్ట మయింది" అని చెప్పడం మంచిది.

ఒకపుడు అమెరికా ప్రెసిడెంట్‌గా ఉన్న ఆయన తరుచు ఇలా అంటూ ఉండేవాడు: ఒక విషయం నన్ను ఖచ్చితంగా స్పష్టం చేయనీయుడి. తరచూ ఒక విషయం అంటూ ఉండేవారు ఎక్కువ సార్లు మా అమ్మలాగ స్పష్టంగా ఉండేది కాదు. స్పష్టత అనేది ప్రాముఖ్యం.

మత్తయి 7:5లో యేసు ప్రభువు చెప్పారు : ఇతరుల యొక్క ఆత్మీయ స్పష్టతలో సహాయ పడడానికి నీవు స్పష్టంగా చూడాలి అంటే మన స్వంత ఆత్మీయ దృష్టిని ముందు మనం స్పష్టం చేసికోవాలి. రోమా 1:20 ఏమి చేబుతుందంటే దేవుడు ఉన్నాడు అని స్పష్టమైన ఆధారం ఉంది అని. ప్రకటన

21, 22 అధ్యాయాలలో పరలోకము కళ్లకు కట్టినట్టు స్పష్టంగా చిత్రీకరించ బడింది.

మనం చూడాలనుకుంటే వాటినన్నిటిని స్పష్టంగా చూచుటకు దేవుడు మనకు సహాయపడును గాక. అధిపతులు, అధ్యక్షులు, తల్లిదండ్రులు మన గమనాన్ని పొందుటకు వరసకడతారు. దేవుడు మనలను ఏమి చేయమన్నాడో, ఏమి ఆలోచించమన్నాడో, ఎలా ఉండాలన్నాడో మనం స్పష్టంగా చూచుటకు జాగ్రత్తగా నుందుముగాక దాని తరువాత మిగిలిన వారందరూ వరుసలోకి రావచ్చు

– డాన్ గ్రీన్ వే.

# యేసు ప్రభువు ఎన్ని సంఘాలు కట్టారు?

ప్రపంచంలో అన్ని రకరకాల సంఘాలు ఈ దినాలలో ఎందుకున్నాయో అని ఎపుడయినా ఆశ్చర్యపడ్డారా? అవన్ని ఎక్కడినుండి వచ్చాయి? వాటి బోధలు ఎందువల్ల భిన్నంగా ఉంటాయి? వారు ఎందుకు వేరువేరు పేర్లు పెట్టుకుంటారు? వారందరు చేసేది ఒప్పేనా? భిన్న సిద్ధాంతాలు బోధించే రెండు సంఘాలు రెండూ ఒప్పేనా? న్యాయ సిద్ధాంతం ఏం చెబుతుందంటే రెండు విషయాలు వైరుధ్యం అయితే రెండు ఒప్పు కావు, రెండూ తప్పయి ఉండవచ్చు లేదా ఒకటి తప్పయి రెండవది ఒప్పుగా ఉండవచ్చు. గాని రెండూ ఎప్పుడూ ఒప్పుకాదు.

గనుక ఈ దినాలలో ప్రపంచంలోని వేరు వేరు మతాల విషయం ఏమిటి? అవి ఒప్పా లేదా అవి తప్పా?

మొదటిగా ఈ అంశంపై అధికారం కలిగి ఉన్నవాని యొద్దకు మనం వెళ్లాలి. ఈ విషయంలో నీవేమి అనుకుంటున్నావు? నేనేమి అనుకుంటున్నాను అనేది అనవసరం గాని బైబిలు ఏమి చెప్పుచున్నది? పేతురు ప్రకటిస్తున్నాడు "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించినట్టు బోధింపవలెను" (1 పేతురు 4:11). పౌలు అంటున్నాడు "ప్రతి మనుష్యుడు అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు" (రోమ 3:4).

పరలోకమునందును భూమి మీదను అధికారము కలిగిన యేసు ప్రభువు ప్రకటిస్తున్నారు : "నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళ లోక ద్వారములు దానియెదుట నిలువ నేరవని

నేను నీతో చెప్పుచున్నాను" అని (మత్తయి 16:18).

ఆయన ఒక సంఘమును కట్ట బోతున్నానని గాని లేక ఒకానొక సంఘాన్నీ కట్టుటలేదని గాని మన ప్రభువు చెప్పలేదు. నేను నా సంఘమును కట్టుదును అని అన్నారు." ఆంగ్ల భాష పరిజ్ఞానము కలిగినవారెవరైనా సంఘము అంటే అది ఏకవచనము అని అనగా ఒక్కటే అని గ్రహించగలరు.

తప్పుడు మతం తప్పుడు ఆరాధన గురించి మాట్లాడుతున్న సందర్భంలో పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్కయు పెల్లగింపబడును" (మత్తయి 15:13) అని యేసు ప్రభువు హెచ్చరించారు. ఇంకా పౌలు అంటు న్నాడు "శరీరమొక్కటే" (ఎఫెసీ 4:4). ఇంకా ఇలా అంటున్నాడు అవయవ ములు అనేకములైనను శరీర మొక్కటే (1 కొరింధి 12:20).

పౌలు కూడా 'శరీరము' సంఘము అని చెబుతున్నాడు. అపొస్తులులు దైవావేశముతో ఇలా రాసారు "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియై యుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభుతుడాయెను" (కొలస్స 1:18). మరియు "సమస్తమును ఆయన పాదముల క్రింద నుంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము, సమస్తమును పూర్తిగా నింపు చున్న వాని సంపూర్ణతయై యున్నది" (ఎఫెసీ 1:22, 23). ఈ న్యాయ నిబంధనతో ఏకీభవించని వ్యక్తి నాతో కాదు విభేదించడం అతడు సర్వశక్తిగల దేవునితోనే విభేదిస్తున్నాడు. దానిని బైబిలు చేబుతుంది, నేను నమ్ముతున్నాను. నీవు నమ్ముతున్నావా?

ఒక కుటుంబము రూపములో కూడా ప్రభువు సంఘము యొక్క ఏకత్వమును చూడవచ్చు. దేవుడు తండ్రి అని, యేసుక్రీస్తు ప్రభువు అన్నయ్య అని, రక్షింపబడిన వారందరు "దేవుని పిల్లలమని........మనము పిల్లలమైతే వారసులం, అనగా దేవుని వారసు లము, క్రీస్తుతో కూడా మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల, క్రీస్తు తోడి వారసులము" (రోమా 8:16, 17).

దేవుడు అనేక వందల కుటుంబాలు కలిగి ఒకదానికొకటి తగవులాడు కుంటూ, ఒక్కొక్కటి ఒక్కొక్క రకమైన పాలనా యంత్రాంగం కలిగి ఒక్కొక్కటి వేరు వేరు పేర్లు కలిగి ఉన్నట్లు బైబిలు చిత్రించలేదు.

ఒకటి కంటే ఎక్కువ సంఘము న్నావనుట దేవుడు ఒకటి కంటే ఎక్కువ టుంబాలు కలిగి ఉన్నాడనుటే. ఇది వదూషణ. మానవుడు అట్టి భయంకర తిబింబం సర్వశక్తునిపైన వేయకూడదు.

గనుక ఇప్పుడు యేసు ప్రభువు ఒకే క సంఘమును నిర్మించినట్లయితే నేను భ్యుడు కాదలచిన సంఘము అదే. నీ ంగతి ఏమిటి? నీవు మానవ నిర్మితమైన ంఘములో సభ్యుడగుటకు ఎన్ను ంటావా లేదా? యేసు ప్రభువు నిర్మించి, తన సర్వరక్తముచే కొని పవిత్ర పరచిన సంఘములో సభ్యుడుగా నుండుటకు ఎన్నుకుంటావా? (అపొ.కా. 20:28). యేసు ప్రభువు నిర్మించిన సంఘములో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదము ఉందని గుర్తుంచుకో (ఎఫెసీ 1:3).

ఇప్పుడు అది తేలికయింది, అది స్పష్టమయింది, మనందరము దానిని అర్థం చేసికొనవచ్చు. అట్టి సంఘము కొరకు నీవు వెతుకుతున్నావా?

– టామ్ మోరే

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'సత్యవాణి' టి.వి.
కార్యక్రమములను ప్రతి మంగళవారం ఉదయం 6:30 గం॥లకు
మా టి.వి.లోను మరియు ప్రతి శనివారం ఉదయం 6:30 గం॥లకు
తేజ ఛానల్ లోను చూడండి.

# దేని వంటిది కాదు

(Unlike Any Other)

మానవ చరిత్రలో క్రొత్త నిబంధన క్రైస్తవ్యము వంటిది యేదీలేదు. ఈ లోక మతాలతో దాన్ని పోల్చిచూస్తే వాటన్నిటి కంటే అది ఉత్తమమైనదిగా కనబడును. ఒక చిన్న గుట్ట దగ్గర ఎవరెస్టు శిఖరం ఎట్లుండునో అవి అట్లుండును. అయితే క్రైస్తవ్యంలో యున్న తేడా యేమిటి? అది ఎందుకు అంత ప్రత్యేకమైన మతము?

మొదటిగా నాస్తికత్వము నుండి అది ప్రత్యేకమైనది. దేవుడు లేడని చెప్పునది నాస్తికత్వము. "దేవుడు లేడని బుద్ధి హీనులు తమ హృదయములో అను కొందురు" అని కీర్తన 14:1 చెప్పు చున్నది. బుద్ధిహీనుడు అనుమాట హెబ్రీ భాషలో nabal అను మాట నుండి వచ్చినది. మెదడులో యేమీ లేనివాడని దానియర్థం. నిజంగా బుర్రలో యేమీ లేనివాడు, ఖాళీ తలగలవాడు దేవుడు లేడనుకొంటాడు. దేవుడున్నాడని కొండంత రుజువుండగా దేవుడులేడని అతడనుకొంటాడు.

దేవుడున్నాడని ప్రకృతి మనకు బోధించుచున్నది. "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి, అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురము చేయుచున్నది" యని దావీ వ్రాసెను (కీర్తన 19:1). "ఆయన అదృ లక్షణములు అనగా ఆయన నిత్యశక్తిం దేవత్వమును జగదుత్పత్తి మొదలుకొ సృష్టింపబడిన వస్తువులను ఆలోచించు వలన తేటపడుచున్నవి గనుక వా నిరుత్తరులై యున్నారు" అని రోమా 1: చెప్పుచున్నది. ఈ లోకం అంతా యాక్సిడెంటు వలన కలిగినం నాస్తికుడు నమ్మును. నిర్జీవం నుండి జీ ఉద్భవించినదని అతడు నమ్ము అజ్ఞానం నుండి జ్ఞానము కలిగిన అతడు నమ్మును. యిదెంత బ హీనతయో!

ఈ విశ్వంలో కనబడే సంక మంతటి వెనుక ఒక సంకల్పకర్త (Pl ner) ఉన్నాడని గ్రీకులు భావించా విశ్వంలో యున్న నమూనా యం వెనుక ఒక నమూనా కారుడున్నా (Designer) వారు భావించారు. విశ్వం అంతా గొప్ప ఆలోచ పూర్వకంగా చేయబడినదని గ్రహిం దీనివెనుక ఒక గొప్ప ఆలోచన యున్నాడని వారు తలంచారు. "ప యిల్లును ఎవడైన ఒకని చేత కట్టబడు

సుస్తమును కట్టినవాడు దేవుడే" యని
లు చెప్పాడు (హెబ్రీ 3:4). పరలోక
ందొక దేవుడున్నాడు అని దానియేలు
ప్పెను (దాని 2:28). "ఆది యందు
వుడు భూమ్యాకాశములను సృజించెను"
ని క్రైస్తవ్యము ప్రకటించు చున్నది
ది.కా. 1:1).

రెండవదిగా, క్రైస్తవ్యము విగ్ర
రాధన నుండి ప్రత్యేకమైనది. విగ్రహాలు
ానవుల మదిలో సృజింపబడి వారి
ులతో చేయబడును. పురాతన ఏథెన్సు
ట్టణంలో ఏదైనా విగ్రహానికి తగుల
ండా అడుగువేయడం కష్టం అనేవారు.
లు ఏథెన్సు వచ్చినప్పుడు అది
గ్రహములతో నిండియుండుట చూచి
తని ఆత్మపరితాపము పట్టలేకపోయెను
పొ.కా. 17:16). నేడు కూడ
గ్రహారాధన ప్రబలి యున్నది. పలు
ాల్లో ప్రజలు విగ్రహములకు పూజ
యుట నేను చూచాను. విగ్రహములు
ట్టినవియు, అవి దేవుండ్లు కావనియు,
వినలేవు చూడలేవు అనియు
వ్యము బోధించు చున్నది గనుక అది
త్యేకమైనది.

క్రైస్తవ్యము ఒకే దేవుని గూర్చి
ధించు చున్నది గనుక అది ప్రత్యేక
నది. దేవుడొక్కడే. "నేను మొదటి
డను, కడపటివాడను. నేను తప్ప ఏ
దేవుడును లేడు" అని యెషయా 44:6లో
ఆయన చెప్పుచున్నారు. "ఆకాశమందైనను భూమి మీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు; ఆయన నుండి సమస్తమును కలిగెను" (1 కొరింథీ 8:5-6). "అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే, ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోనూ వ్యాపించి అందరిలో ఉన్నాడు" (ఎఫెసీ 4:6).

"చిన్నపిల్లలారా, విగ్రహములు జోలికిపోకుండ జాగ్రత్తగా ఉండుడి" యని భక్తుడైన యోహాను క్రైస్తవులను హెచ్చరించాడు (1 యోహాను 5:21). మానవునికి దేవునికి మధ్య నుండేది ఏదైనా విగ్రహము కావచ్చును. కొందరు ధనాన్ని, కామాన్ని, అందాన్ని, వినోదాన్ని ఆరాధిస్తారు. ధనాపేక్షను విగ్రహారాధన యని పౌలు చెప్పాడు (కొలస్స 3:5). మనం ఈ లోకాన్ని దాని సంగతులను ఆశించిన యెడల దేవుని ఆజ్ఞను మీరిన వారమవుతాము (1 యోహాను 2:15). ఎవరినైనా, దేనినైనా ఆశించిన యెడల విగ్రహారాధన వలన అపరాధులమవుతాము.

మూడవదిగా క్రొత్త నిబంధన క్రైస్తవ్యము యూదా మతము నుండి ప్రత్యేకమైనది. యూదులు యేసును

నిరాకరించారు (యోహాను 1:11). వారు ఎదురుచూచుచున్న మెస్సీయ ఆయనే యని వారు విశ్వసించలేదు. “నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు” అని పేతురు ఆయనను గూర్చి ఒప్పు కొన్నాడు (మత్తయి 16:16). నేటికిని యూదులు పాత నిబంధనను పాటింతురు. వారు క్రొత్త నిబంధనను అలక్ష్యము చేస్తారు. దాన్ని నిరాకరిస్తారు. “ఇదియు గాక యాజకులు మార్చబడిన యెడల అవశ్యముగా యాజక ధర్మము సహామార్చబడును” అని పౌలు చెప్పాడు (హెబ్రీ 7:12). శ్రేష్టమైన వాగ్దానములను బట్టి నియమింపబడిన శ్రేష్టమైన క్రొత్త నిబంధన మనకున్నదని కూడ అతడు చెప్పాడు (హెబ్రీ 8:6). క్రీస్తు పాత నిబంధనను సిలువకు మేకులతో కొట్టి దానిని ఎత్తివేసెను (కొలస్స 2:14; హెబ్రీ 9:15). మెస్సీయ ఇంకా వస్తాడని యూదులు ఎదురుచూచుచునే యున్నారు. “క్రీస్తు కూడ అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి, తనకొరకు కనిపెట్టుకుని యుండు వారి రక్షణ నిమిత్తము పాపము లేకుండ రెండవసారి ప్రత్యక్షమగును” (హెబ్రీ 9:28).

నేటి యూదులను గూర్చి తలంచితే విచారం. వారొకప్పుడు దేవునిచే ఏర్పరచు కొనబడిన ప్రజలు. క్రీస్తుచే ఈలోకము

లోనికి తెచ్చుటకు ఆయన వారి నుపయో
గించెను. అందరి కంటే ముందు వా
క్రీస్తును అంగీకరించవలసి యున్న
క్రీస్తును గూర్చి 333 కంటే పైగాయు
ప్రవచనములు కలిగియున్న పాతనిబం
నను వారు కలిగియుండిరి. అందువల
వారు నిరుత్తరులై యున్నారు. క్రైస్తవ్య
ఇంచుమించు రెండువేల సంవత్సరము
నుండి యున్నది. యూదులలో అనేకు
క్రీస్తు సువార్తను విన్నారు గాని దా
నిరాకరించారు. అందువలన వా
తమ్మును తామే నిందించుకోవా
రక్షింపబడాలంటే వారికి ఇంకో తరుణ
అంటూ యేమీ వుండదు. “మనుష
లొక్కసారే మృతిపొందవలెనని నిం
మింపబడెను; ఆ తరువాత తీర
జరుగును” (హెబ్రీ 9:27).

నాల్గవదిగా, రోమన్ కేథలిక్కు
మతము నుండి క్రైస్తవ్యము ప్రత్యేకమైన
క్రైస్తవ్యము క్రీస్తు శకము 33
ఆరంభమాయెను. (అపొ.కా. 2:1-47
కేథలిక్కులు కొన్ని శతాబ్ధముల తరువా
వచ్చిరి. ఆత్మీయ విషయాల్లో బైబి
ఒక్కటి మాత్రమే అధికార స్థావరం అ
క్రైస్తవ్యము నమ్మును గనుక అ
ప్రత్యేకమైనది. కేథలిక్కులు పో
యొక్కయు, సంఘ కౌన్సిళ్ళ యొక్కయ
తీర్మానములపై ఆధారపడుదురు.

పోపు పొరబడనివాడు కాదని క్రైస్తవ్యము ఉద్ఘాటించును. 1870లో జరిగిన వేటికన్ కౌన్సిల్‌లో పోపు పొరబడని వాడని (Infallible) కేథలిక్కులు తీర్మానించిరి. పొరబాటు చేయని వాడెవడును లేడు, ఏలయనగా "ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23). కేథలిక్కుల పూజారుల పద్ధతిని క్రైస్తవ్యము ఖండించుచున్నది. క్రైస్తవులందరు యాజకులేయని బైబిలు బోధించు చున్నది (1 పేతురు 2:5,9). పూజారుల యొద్ద పాపములు ఒప్పుకొనే పద్ధతిని (auricu-lar confession) క్రైస్తవ్యము ఖండించు చున్నది. దేవుని యొద్ద మన పాపములను ఒప్పుకొనాలి; ఒకరి పాపముల నొకరు ఒప్పుకొనాలి (1 యోహాను 1:9; యాకోబు 5:16). క్రైస్తవ్యము మరియను ప్రార్థించుట ఖండించుచున్నది. దేవునికి మానవునికి మధ్యవర్తి యేసుక్రీస్తు ఒక్కడే గాని మరియ కాదు (1 తిమో 2:5). ప్రభురాత్రి భోజనంలో రొట్టె, ద్రాక్షారస ములు క్రీస్తు శరీర రక్తములుగా మారు ను సిద్ధాంతాన్ని క్రైస్తవ్యము నిరాకరించు చున్నది. రొట్టె ద్రాక్షారసములు క్రీస్తు శరీర రక్తములకు గురుతుగా మాత్రమే ఇయ్యబడెను. (మత్తయి 2:26–28). పూజారుల బ్రహ్మచర్యను క్రైస్తవ్యము ఖండించు చున్నది. పేతురుకు వివాహమాయెను. సరిగదా అతడు మొదటి పోపు కూడ కాదు (1 కొరింథీ 9:5).

ప్రొటెస్టాంటుల డినామినేషన్లకు క్రైస్తవ్యము వేరైనది. డినామినేషన్లు విభజనను ప్రోత్సహిస్తాయి. క్రైస్తవ్యము ఏకత్వమును ప్రోత్సహిస్తాది. ఒకే ఒక్క శరీరమున్నదని బైబిలు బోధించుచున్నది. ఆ ఒకే శరీరమే సంఘము (ఎఫెసీ 4:4; 1:22–23; కొలస్స 1:18). మంద ఒక్కటే, గొర్రెల దొడ్డియు ఒక్కటే (యోహాను 10:16), ఆ ఒకే మందకు ఒకే కాపరి యున్నాడు (యోహాను 10:16; కొలస్స 1:18).

మతశాఖలు అనేక విశ్వాస ప్రమాణ పుస్తకాలను పాటిస్తారు. క్రైస్తవ్యము బైబిలును మాత్రమే అంగీకరిస్తాది (యోహాను 12:48; రోమా 2:2; యోహాను 17:17).

మతశాఖలు అనేక విశ్వాస ప్రమాణ పస్తకాలను పాటిస్తారు. క్రైస్తవ్యము బైబిలును మాత్రమే అంగీకరిస్తాది (యోహాను 12:48; రోమా 2:2; యోహాను 17:17).

పరలోకానికి వెళ్లే మార్గాలు చాల యున్నాయని మతశాఖలు బోధిస్తారు. క్రైస్తవ్యము "ఈ మార్గము" అని 9సార్లు అపొస్తలుల కార్యములలో చెప్పబడినది

(అపో.కా. 24:14), "నేనే మార్గమును" అని యేసు చెప్పెను (యోహాను 14:6; యెషయా 35:8). పౌలు యిట్లు సమీక్షించాడు : "శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగా యున్నవాడై అందరిలోనూ వ్యాపించి అందరిలో అందరిలో యున్నాడు" (ఎఫెసీ 4:4-6).

చివరిగా స్వేచ్ఛాతత్వానికి (liberal-ism) క్రైస్తవ్యము వేరైనది. స్వేచ్ఛాతత్వ పరులు బైబిలు యొక్క ఆత్మావేశాన్ని నిరాకరిస్తారు. అయితే బైబిలు దేవుని వాక్యమని అది పరిశుద్ధాత్మావేశ లేఖకులచే వ్రాయబడినదని, సర్వ సంపూర్ణమైనదియని క్రైస్తవ్యము నమ్మును (2 తిమో 3:16-17; 2 పేతురు 1:20-21). స్వేచ్ఛాతత్వపరులు క్రీస్తు కన్యకు జన్మించాడని నిరాకరిస్తారు ఆయన అద్భుతములను పునరుత్థానాన్ని నిరాకరిస్తారు. పరలోకం నరకం వున్నదో లేదో కూడా వారెరుగరు. అట్టివారితో యోగ్యులెవరైనా ఎట్లు సహకరిస్తారు?

ఈ లోకంలో యున్న మతాలన్నిటి కంటే క్రైస్తవ్యము వేరైనది. తత్ఫలితముగా అది ఘోర హింసల నెదుర్కొన్నది. అదే సత్యమార్గము.

- జాన్ స్టే...

గమనిక: సత్యవాక్కు కావలసిన వారు సంవత్సరమునకు 50/- రూ॥లు చందా విధిగా పంపించవలయును.
SATYA VANI, P.O.BOX-80, KAKINADA - 533 001.

# సంక్షిప్తవార్తలు

2006 జనవరి 3వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు తూర్పు గోదావరి జిల్లా అల్లవరం మండలం సామంతకుర్రు గ్రామములో నిర్మించబడిన క్రీస్తు సంఘ ఆలయమును ప్రభువు సేవార్థమై సోదరులు జాషువా గూటం గారు రిబ్బను కత్తిరించి ప్రతిష్టించిరి. ఆ సందర్భముగా చక్కటి వాక్యోపదేశము గావించిరి. సంఘమును ప్రోత్సాహించిరి. సామంతకుర్రులోను, దేవగుప్తములోను సోదరులు యన్.ఏలియా గారు చాలకాలము నుండి సువార్త చాటుచున్నారు.

జనవరి 5 తేదీ గురువారం రాత్రి విశాఖ పట్టణం వడ్లపూడి తిరుమలానగర్ లో శోభన్ బాబు, దైవకృప దంపతులు కృతజ్ఞతా కూటము ఏర్పాటు చేసిరి. ఆ సభలో సోదరులు జాన్ రిక్కీగూటం మరియు జాషువాగూటం గార్లు వాక్య పరిచర్య చేసిరి. సువిశాల ప్రాంతములో ఏర్పాటు చేసిన సభకు వెయ్యిమందికి పైగా హాజరై దేవుని వాక్యమును కదు శ్రద్ధతో ఆలకించిరి. సత్యవాక్యము వున్నది వున్నట్లుగా ఆ రోజు బోధింపబడెను. హాజరైన వారందరికీ శోభన్ బాబు దంపతులు చక్కటి విందు నేర్పాటు చేసిరి. సత్యవాక్యము ఆ రీతిగా బోధింప బడుటకు అనేక వ్యయ ప్రయాసల కోర్చి శ్రమించిన శోభన్‌బాబు, కృప దంపతులను అనేకులు హృదయ పూర్వకముగా అభినందించిరి. అట్టి క్రైస్తవ కుటుంబములకై దేవునికి స్తోత్రము.

జనవరి 12వ తేదీ రాత్రి చెయ్యేరు గున్నేపల్లిలో ఏర్పాటు చేయబడిన సువార్త కూటములో సోదరులు జాషువా గూటం గారు వాక్యపరిచర్య చేసిరి. అక్కడ సోదరులు యోసేపు రాజు గారు సువార్త చాటుచున్నారు. విజయవాడలో పనిచేయుచున్న సోదరులు పి.అబ్రాహాము గారి ప్రోత్సాహము వలన గున్నేపల్లిలో క్రీస్తు సంఘము ఏర్పాటు చేయబడినదని తెలియజేయుటకు సంతోషించు చున్నాము. ఆ రాత్రి అబ్రాహాము గారు కూడ వాక్యపరిచర్య చేసిరి. హాజరైన వారందరికి గున్నేపల్లిలో క్రీస్తు సంఘము మంచి విందునేర్పాటు చేసిరి.

జనవరి 13వ తేదీ శుక్రవారం కొప్పవరంలో నిర్మించబడిన క్రీస్తు సంఘ ఆలయమును సోదరులు రోయస్ ఫ్రెడరిక్ గారు రిబ్బరు కత్తిరించి దేవుని పని కొరకు ప్రతిష్టించిరి. అక్కడ సోదరులు పి.రాజు గారు సువార్త పరిచర్య చేయుచున్నారు. కూటం అనంతరం ఇద్దరు క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందిరి.

జనవరి 14వ తేదీ శనివారం వాడపర్రులో నిర్మించబడిన క్రీస్తు సంఘ ఆలయమును సోదరులు జాషువా గారు దైవసేవకై ప్రతిష్టించిరి. అనేకులు హాజరై ఆ సంతోష కార్యక్రమములో పాల్గొనిరి. వాడపర్రులో సోదరులు డి.రంగారావ్ గారు సువార్త చాటుచున్నారు.

జనవరి 16వ తేదీ సోమవారం ఏలేశ్వరం మండలం యర్రవరంలో జరిగిన సువార్త

కూటములో సోదరులు జాషువాగారు, డగ్ హేమిల్టన్ గారు పాల్గొని వాక్యపరిచర్య చేసిరి. ముగ్గురు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. యర్రవరంలో సోదరులు ఆనంద కుమార్ గారు సువార్త పనిచేయు చున్నారు.

జనవరి 18వ తేదీ బుధవారం మధ్యాహ్నం గున్నేపల్లి స్థానిక సంఘము ఏర్పాటు చేసిన మరియొక కూటములో సోదరులు జాషువాగారు, పాల్ యోడర్ గారు పాల్గొని వాక్యపరిచర్య చేసిరి.

జనవరి 18వ తేదీ బుధవారం ఉదయం గోరింటలోను మధ్యాహ్నం ప్రత్తిపాడులోను జరిగిన కూటములలో పైనుదహరించిన సోదరులిద్దరు వాక్యపరిచర్య చేసిరి. గోరింటలో సోదరులు ప్రేమ్‌కుమార్ గారును, ప్రత్తిపాడులో హనోకుగారును వాక్యపరిచర్య చేయుచున్నారు.

జనవరి 20వ తేదీ ఉప్పాడలో జరిగిన సువార్త కూటములో సోదరులు రిక్కీగూటంగారు పాల్ యోడర్ గారు పాల్గొనిరి. అక్కడ పెబ్బిలి సత్యానందం గారు వాక్యపరిచర్య చేయు చున్నారు.

ఫిబ్రవరి 6వ తేదీ ఉదయం సోదరులు రిక్కీగూటం గారి వివాహం కాకినాడలో జరుగును. ఈ పత్రిక ముద్రించు సరికి వివాహ సందర్భ ఏర్పాట్లు విస్త ృతముగా జరుగుచున్నవి. రిక్కీగారి కొరకు, వధువు సుదీప కొరకు ప్రార్థించ మనవి.

RNI Regd. No. 6997/98
Postal Regd. No. AP/KD-02/2006-2008

To

From:

**SATYA VAKKU**

P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004